క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

డోర్నకల్: అమ్మపాలెం మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై 'సాక్షి' దినపత్రికలో మో'డల్' అంగన్‌వాడీ కేంద్రం అనే శీర్షికన వెలువడిన కథనంపై ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి, ఎంపీఓ మున్వర్‌బేగ్ స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. సూపర్‌వైజర్ రేఖాబాయి, కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. వంటగదిలో ధ్వంసమైన నాపరాళ్లకు మరమ్మతులు చేయిస్తామని, పార్కులోని క్రీడా పరికరాలను అంగన్‌వాడీ కేంద్రంకు తరలిస్తామని వారు తెలిపారు.

హక్కుల కోసం ఉద్యమించాలి

తొర్రూరు: మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులు నివారించాలంటే మహిళల హక్కులను అమలు చేసేందుకు ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో ఐద్వా మండల సభ్యులు మణెమ్మ, ఎల్లమ్మ, మమత, సరోజన, శైలజ పాల్గొన్నారు.

ఎస్సైగా పదోన్నతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసుస్టేషన్ ఏఎస్సై ఆనందంకు ఎస్సైగా పదోన్నతి లభించింది. బుధవారం ఆయనను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై సునంద, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: నెహ్రూయువ కేంద్ర ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి జిల్లాలోని యువజన సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి అన్వేష్ బుధవారం తెలిపారు. సభ్యులు 18నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. హన్మకొండలోని న్యూ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నెహ్రూ యువజన కేంద్రం కార్యాలయంలో ఈనెల 19లోపు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 0870–2958776 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మురళీధర్‌స్వామి



నెహ్రూసెంటర్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన టి.మురళీధర్ స్వామి ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బ్రిడ్జి నిర్మించాలి

గార్ల: పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ జర్పుల సుధాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, వీరభద్రం, సీహెచ్ గణేష్, రుక్మారావు, మాధవరావు, ప్రశాంత్, చంటి, కృష్ణ సాయి, భద్రాజీ పాల్గొన్నారు.

పగిలిన భగీరథ పైపు



డోర్నకల్: మండలంలోని జోగ్యాతండా సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వ పక్కన మిషన్ భగీరథ పైపు పగలడంతో నీరంతా వృథాగా పోతోంది. ఇప్పటికే ఎస్సారెస్పీ నీరు రోడ్డుపై ప్రవహిస్తుండగా భగీరథ పైపు పగిలి పైపులోని నీరు రోడ్డుపైకి రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ, డిగ్రీ కోర్సులో ప్రథమ సంవత్సరం ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్, కోఆర్డినేటర్ హత్తిరాంనాయక్ బుధవారం తెలిపారు. పూర్తి వివరాలకు మానుకోట జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 73829 29705 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

కొలువుదీరిన కొత్త టీచర్లు



మహబూబాబాద్ అర్బన్ ఎంఈఓకు ఉత్తర్వు కాపీ అందజేస్తున్న నూతన ఉపాధ్యాయులు



నెల్లికుదురు: నియామకమైన నూతన ఉపాధ్యాయులు



డోర్నకల్: విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త ఉపాధ్యాయులు కొలువుదీరారు. ర్యాంకింగ్ ఆధారంగా ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో, ఆయా పాఠశాలల్లో రిపోర్టింగ్ చేశారు. ఆర్డరు కాపీలను పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ 69, ఎస్జీటీ 254, భాషా పండితులు 19, పీఈటీ 2, స్పెషల్ ఎడ్యుకేషన్ 15 ఉన్నాయి. మొత్తం 376 పోస్టులకు గాను 359 పోస్టులు భర్తీ చేశారు. 17 పోస్టులు రోస్టర్ పాయింట్లు రాని వారిగా బ్యాక్‌లాగ్‌లో ఉండిపోయాయి.

అంకితభావంతో పనిచేయాలి

డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ నాయకులు బుధవారం స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రామలింగారెడ్డి, ఉపేందర్, సరిరాం, రఫిక్, ప్రకాశ్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: డీఎస్సీలో ఎంపిక అయిన 20 మంది నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరేందుకు నియామకపత్రాలను అందించినట్లు ఎంఈఓ ఏ.రామదాసు తెలిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు రిపోర్టు చేసి కేటాయించిన పాఠశాలల్లో చేరాలని తెలిపారు.

డోర్నకల్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ ఆంగోత్ లక్ష్మా, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు బండి నర్సింహరావు, రుక్మాంగదరరావు ఆధ్వర్యంలో 18 మంది ఎస్జీటీలు, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, నలుగురు ఎల్పీలు, ఒక స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ విధుల్లో చేరారు.

కురవి: ఉమ్మడి కురవి మండలానికి కేటాయించిన 30మంది నూతన ఉపాధ్యాయులు కురవి, సీరోలు ఎంఈఓలు వాంకుడోత్ బాలాజీ, ఇస్లావత్ లచ్చిరాంలకు జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సంఘాల నాయకులు స్వాగతం పలికారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ రామ్మోహన్‌రావుకు 12 మంది రిపోర్టు చేశారు. నూతన ఉపాధ్యాయులకు పలు సంఘాల నాయకులు స్వాగతం పలికారు.

గ్రామసభల ద్వారా నియమించాలి



పెద్దవంగర: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెద్దవంగర: ఇందిరమ్మ ఇళ్ల కమిటీల నియామకాలను గ్రామసభల ద్వారా నియమించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ అన్నారు. బుధవారం తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య శర్మ, దుంపల సమ్మయ్య, బాలు నాయక్, జ్ఞానేశ్వరచారి, సాయిలు, హేమాని పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు ప్రాధాన్యం ఇవ్వాలి

మహబూబాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటులో వార్డు కౌన్సిలర్లు సూచించిన వ్యక్తులను కమిటీ సభ్యులుగా చేర్చి కౌన్సిలర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. కమిటీల నియామకం వార్డు పరిధిలోని కౌన్సిలర్ల సమక్షంలో జరగాలన్నారు. కార్యక్రమంలో చిట్యాల జనార్దన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తొర్రూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను గ్రామసభలను ఏర్పాటు చేసి నియమించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పార్టీ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, పట్టణ నాయకులు నలమాస ప్రమోద్‌గౌడ్, ఎస్కే అంకూస్, తమ్మెర వీరభద్రారావు, మాచర్ల వెంకన్నగౌడ్, లేగల వెంకట్‌రెడ్డి, కిరణ్, రాంమూర్తి, సోమయ్య, వెంకన్న, మురళీ, వెంకన్న రాజ్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

గంగారం: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను 5వ షెడ్యూల్డ్ ప్రాంత పరిధిలో పెసా గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం ఎంపీడీఓ అప్పారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.

రాజకీయాలకు అతీతంగా నియమించాలి

గార్ల: రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించి రాజకీయాలకు అతీతంగా అందరికీ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పెద్దవెంకటేశ్వర్లు, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్: రక్షణ కిట్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ప్రభుత్వం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్లను బుధవారం క్యాంపు కార్యాలయలంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ గీత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గీత కార్మికులకు ఆపన్నహస్తంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, బండారు వెంకన్న, రామగోని రాజుగౌడ్, దూపటి వినయ్, అంబటి మహేందర్, చిట్టెం వెంకన్న, యమగాని వెంకన్న, గంధసిరి శ్రావణ్, డీపీఈఓ కిరణ్ నాయక్, డీబీసీడబ్ల్యూఓ నరసింహస్వామి, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, భిక్షపతి, ఎస్సై రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: ప్రతి ఒక్కరూ సమాజంపై బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాణాల వీరయ్య రచించిన శ్రీవీరభద్రస్వామి నీతి చంద్రిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో నిర్వహించారు. అనంతరం బాణాల వీరయ్యవెంకటలక్ష్మి దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మగాని అరుణ్‌కుమార్, మైస శ్రీనివాస్, చలమల్ల నారాయణ, వెంకటేశ్వర్లు, శంతన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామం ప్రారంభం

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల అభ్యద్దికి కృషి చేస్తామని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారంలో బుధవారం వైకుంఠధామ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో స్థల దాతలు, డీసీసీ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, మురళీధర్‌రెడ్డి, ప్రదురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న, వార్డు కౌన్సిలర్లు కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, విజయ, పోతురాజు రాజు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

కేసముద్రం: టీయూసీఐ కార్మిక సంఘంలో, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాన్ని విలీనం చేస్తున్న సందర్భంగా ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. బుధవారం చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగయ్య, రామ్ ప్రసాద్, జానకి రాములు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కురవి: అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బుధవారం మండల కేంద్రం శివారులో ఆర్‌ఐ రవికుమార్ పట్టుకున్నట్లు తెలిపారు. మండలం నుంచి కురవికి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసుల సహకారంతో పట్టుకున్నట్లు ఆర్‌ఐ తెలిపారు.

వసతి గృహం తనిఖీ

గంగారం: మండలంలోని మడగూడెంలోని ఆశ్రమోన్నత ఉన్నత పాఠశాలను ఎంపీడీఓ అప్పారావు, తహసీల్దార్ రాము బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం వసతి గృహాన్ని పరిశీలించారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తగ్గించాలి



మాట్లాడుతున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10శాతం నుంచి 3శాతానికి తగ్గించాలని ఎస్సీ, ఎస్టీ, ట్రైబల్, ఆదివాసీ ఐక్య ఉపాధ్యాయుల సంఘాల నాయకులు చాగంటి ప్రభాకర్, బానోత్‌వీరు, నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బుధవారం ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 3శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను 10శాతం ఉండడం వలన డీఎస్సీ 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3వేల నుంచి 4వేల మంది ఉపాధ్యాయ పోస్టులను పొందరన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు నష్టపోయారన్నారు. కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు భద్రునాయక్, భాస్కర్‌నాయక్, రవీందర్, మల్సూర్ నాయక్, బిచ్చనాయక్, భిక్షం, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, వీరస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో వ్యక్తికి గాయాలు

కేసముద్రం: తేనెటీగల దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కేసముద్రం విలేజ్ శివారు చైతన్యనగర్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వల్లందాసు ఎల్లయ్య అనే వ్యక్తి, తన వ్యవసాయ బావివద్దకు వెళ్తుండగా, మార్గమధ్యంలో తేనెటీగలు ఒక్కసారిగా అతడిపై దాడిచేశాయి. దీంతో అపస్మారకస్థితిలో ఉన్న అతడిని మానుకోటలోని ఓ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌కు తరలించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ



ప్రాణప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల: మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట యాదాద్రి దేవాలయం ప్రధాన అర్చకుడు లక్ష్మినరసింహాచార్యులు వేద మంత్రోచ్ఛరణల నడుమ నూతన ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో దాత ఎన్నారై పులి గోపాల్‌రెడ్డి, ప్రమీలారెడ్డి దంపతులు, పుల్లఖండం రమేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, రావూరి వెంకట్రామయ్య, భూక్యా కస్నానాయక్, సూరపురెడ్డి వెంకట్‌రెడ్డి, కందునూరి ఉపేందర్, శీలంశెట్టి ప్రవీణ్‌నాయుడు, భూక్యా నాగేశ్వరరావు, అర్జున, జర్పుల భీముడు, శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న శ్రీలత

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మోడల్ ప్రభుత్వ యూపీఎస్ పాఠశాలలో శ్రీలత హెల్పింగ్ సొసైటీ వారు ప్రపంచ పౌష్టికాహారం దినోత్సవం వేడులకను నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకురాలు అబ్బరబోయిన శ్రీలత మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పౌష్టికాహారంపై దృష్టిసారించేలా చూడాలని, వాటిలో ఉన్న పోషక గుణాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పనిసరిగా టీచర్స్ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సోమయ్య, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, రవీందర్, వీరేశం, సుగుణ, హైమవతి పాల్గొన్నారు.

'మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు'



సీఐకి ఫిర్యాదు చేస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్: తీన్మార్ తల్వార్ టీవీ యూట్యూబ్ చానల్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరుతూ మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో బుధవారం టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్ మాట్లాడుతూ.. తీన్మార్ తల్వార్ టీవీ అనే పేరుతో ఉన్న యూట్యూబ్ చానల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి మున్నూరుకాపుల అస్తిత్వంపై పరుష పదజాలంతో, మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారని, సదరు నిర్వాహకులపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి కేదాసు సుధాకర్, మండల కార్యదర్శి రావిశెట్టి చంద్రశేఖర్, జిల్లా నాయకులు మార్నేని కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘాల నాయకులు

మహబూబాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ మధు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బి.మధు, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డీఓ అలివేలుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గుగులోత్ సూర్య ప్రకాశ్, వెంకటేశ్, రాజేశ్, వికాస్, మహేశ్, విజయ్, చరణ్, అరుణ్, కృష్ణ ప్రసాద్, వీరన్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'సీఎం కప్ జ్యోతి' ర్యాలీకి స్వాగతం



నెల్లికుదురు: పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం నిర్వహిస్తున్న సీఎం కప్ కాగడ జ్యోతి ర్యాలీకి మండల కేంద్రంలో బుధవారం తహసీల్దార్ రాజు, ఎస్సై చిర్ర రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంఈఓ రామదాసు, పీఈటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐలయ్య, కార్యదర్శి విజయ్ చందర్ పాల్గొన్నారు.

పేదలను విస్మరిస్తున్న పాలకులు

నెహ్రూసెంటర్: దేశంలో పేద ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య అన్నారు. పార్టీ సుందరయ్యనగర్ శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ మహాసభలో రాజమౌళి, మహేష్, సీతారాంనాయక్, యాకయ్య, రాజు, హేమానాయక్ పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా సక్రమంగా అందించాలి

తొర్రూరు రూరల్: మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి అందిస్తున్న మంచినీటి సరఫరాను సక్రమంగా అందించాలని మిషన్ భగీరథశాఖ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని భగీరథ ఆఫీస్‌లో మంచినీటి సరఫరా సహాయకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జీపీ కార్మికుడి మృతి

గూడూరు: మండలంలోని బొల్లెపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు పడిగె భద్రయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెల్సుకున్న మండల పంచాయతీ కార్మిక సంఘం బాధ్యులు బాధిత కుటుంబానికి రూ.5వేలు అందించారు. కార్యక్రమంలో ఎండి. మోహినొద్దీన్, సత్యనారాయణ, రామాచారి, లక్ష్మయ్య, బాలకృష్ణ, రాజు, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

బియ్యం నేరుగా పాఠశాలలకే సరఫరా చేయాలి

నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన బియ్యం నేరుగా పాఠశాలలకే సరఫరా చేసేవిధంగా చర్య తీసుకోవాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు తహసీల్దార్ రాజుకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

బయ్యారం: మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. బయ్యారం నుంచి రామచంద్రాపురం గుండా ఇల్లెందుకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

ముగిసిన శిక్షణ

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం రైతువేదికలో వివిధ రంగాల కార్మికులకు పదిహేను రోజులుగా నిర్వహించిన శిక్షణ బుధవారం ముగిసింది. శిక్షణ పూర్తయిన వానికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఏసీ శిక్షకుడు కరుణాకర్, ఎంపీఓ మున్వర్‌బేగ్, కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

టీకాల పంపిణీ పూర్తి చేయాలి

నెహ్రూసెంటర్: వ్యాధినిరోధక టీకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హన్మంతునిగడ్డ సబ్‌సెంటర్‌ను బుధవారం సందర్శించారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

చిన్నగూడూరు: గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సమర్థ విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, శృతి, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, సౌజన్య పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

డోర్నకల్: గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్వార్ బాయిరో మత్రో జాతీయ అధ్యక్షుడు జె.లచ్చిరాం నాయక్ కోరారు. బుధవారం ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన సారంగుల వెంకన్నకు చెందిన గేదెలను పొలం వద్దకు తీసుకెళ్లాడు. చేను వద్ద మేత మేస్తున్న సూడి గేదె తెగిపడిన విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని బాధితుడు విలపించాడు.

రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని వినతి

కేసముద్రం: తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌లో సింగరేణి, పుష్‌పుల్, మధ్యాహ్నం డౌన్ ప్యాసింజర్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని మండలంలోని తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌లో సీపీఎం గ్రామకమిటి ఆధ్వర్యంలో స్టేషన్‌మాస్టర్‌కు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో గొడిశాల వెంకన్న, మాద శ్రీనివాస్, తులసి, రాజశేఖర్, భిక్షపతి, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి మండల సమైక్య ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల పరిధిలో శిక్షణ పొందిన లబ్ధిదారులకు పెరటి కోళ్లను ఐకేపీ ఏపీఎం తిలక్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీలు ధనుంజయ్, శ్రీదేవి, రూప, సుమలత, వీఓఏలు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

మరిపెడ రూరల్: విజయదశమి పండగను పురస్కరించుకొని మండలం ఉమ్మడి వీరారం గ్రామ పంచాయతీ పరిధిలో జర్పుల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు.

ఆర్థికసాయం

కురవి: సీరోలు మండల కేంద్రం శివారు రేకుల తండా జీపీ పరిధిలోని రూప్లా తండాకు చెందిన బాధిత కుటుంబానికి కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ వివేక్ పంపించిన రూ.5వేలను సీరోలు మండల ఇన్‌చార్జ్ బానోత్‌విష్ణునాయక్ బుధవారం అందజేశారు.

పేదలకు సాయం చేయడం గొప్పవరం

మరిపెడ రూరల్: ఆపదలో ఉన్న నిరు పేదలకు సాయం అందించడం గొప్పవరమని బడావో బంజార ఫోజేర్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ భూక్య లాజరస్ లాల్‌సింగ్ అన్నారు. మరిపెడ మండలం సీతారాంతండా వరద బాధిత కుటుంబాలకు బుధవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూక్య మల్సూర్ నాయక్, రామాచారి, బాలరాజు, సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

పెద్దవంగర: ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన వరద బాధితులకు తాటిపాముల రేణుక, మాలోతు సోమ్లాకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏదునూరి శ్రీనివాస్ రేణుక, రాపోలు శ్రీనివాస్, సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ పాల్గొన్నారు.